


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 01 సోమవారం సంపుటి : 29 సంచిక : 202




కార్యదక్షతకు చిరునామా

# వక్కలగడ్డ

- అభివృద్ధికి తొలి ప్రాధాన్యత
- నేటి రాజకీయాలకు ధీటుగా ఎదుగుతున్న వైశ్య రాజకీయ వేత్త

2 లో

# రాళ్ల వాగు అన్యాక్రాంతం...!



- ఇరిగేషన్ శాఖ ఎక్కడ..?
- ఉద్యోగుల సొంత పెత్తనాలంటున్న ప్రజానీకం
- వాగు మొత్తం అన్యాక్రాంతం ...ఐనా పట్టించుకోని ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు...!

2 లో



పారిశుధ్యమా....

# నీ జాడెక్కడ ?

- మురుగు పారే దారేది

2 లో





## కార్యదక్షతకు చిరునామా వక్కలగడ్డ

మొదటి పేజి తరువాయి ...

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) : మార్కాపురం పట్టణానికి చెందిన వైశ్య సామాజిక వర్గానికి చెందిన నేత వక్కలగడ్డ మల్లికార్జున. తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో తన కంటూ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాడు. రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శిగా, శ్రీశైలం నియోజకవర్గం పరిశీలకులు గాను పని చేసిన మల్లికార్జున మార్కాపురం రాజకీయాల్లో కూడా రాటు తేలాడు. గతంలో మునిసిపల్ ఛైర్మన్ గా ఉంటూ, పట్టణంలో అభివృద్ధికి అగ్ర భాగం ఇచ్చాడు. ఆ తరువాత వైసిపి పాలనా కాలంలో అధికార పార్టీ నుంచి ఎదురైన ఆటుపోట్లను తట్టుకుని, ఒడిదుడుకులు ఎదుర్కొని రాటు తేలిన రాజకీయ వేత్త అయ్యాడు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి ముఖ్యమైన అనుచరుని గా, వైశ్య సామాజిక వర్గానికి టిడిపి లో పెద్ద దిక్కుగా వక్కలగడ్డ మల్లికార్జున అందరికీ సుపరిచితమే. అభివృద్ధికి, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలను పరిష్కరించడంలో తనదైన ఆలోచన చేస్తూ, పార్టీ కార్యక్రమాలకు, కార్యకర్తలకు వెన్ను దన్నుగా ఉంటున్న వక్కలగడ్డ మల్లికార్జున భవిష్యత్తు రాజకీయ శిఖరంగా భావించవచ్చు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ అందరి వాడిగా గుర్తింపుని పొందిన మల్లికార్జున కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ..,

## రాళ్ల వాగు అన్యాక్రాంతం...!

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్ట్ 31): డివిజన్ లో రాళ్ళవాగు అనేది చారిత్రక సంపద. కానీ ప్రస్తుతం రాళ్లవాగు పూర్తి స్థాయిలో అన్యాక్రాంతం అయింది. అందుకు కారణం స్థానిక ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు మాత్రమే. నల్లమల అడవి ప్రాంతం నుండి మురారి పల్లె వరకు ఉన్న రాళ్లవాగు పరిసరాలు పూర్తిస్థాయిలో అన్యాక్రాంతం అయ్యాయి. గతంలో బాధ్యతలు నిర్వహించిన కొందరు అధికారులు అన్యాక్రాంతం కాకుండా తమ శాయశక్తుల కృషి చేశారు. కానీ లస్కర్ల పేరిట బాధ్యతలు నిర్వహిస్తున్న కొందరు క్రింది స్థాయి ఉద్యోగులు బాధ్యతలు మరిచి విధులను పక్కనపెట్టి తాము సైతం రాజకీయ నాయకుల వలె ప్రవర్తిస్తూ చేస్తున్న బాధ్యతలను నిర్వహించకుండా ప్రవర్తించడంతో రాళ్లవాగు మాత్రం పూర్తిగా అన్యాక్రాంతం అయిన మాట మాత్రం వాస్తవం. నల్లమల అడవి ప్రాంతం నుండి మురారిపల్లి చెరువు వరకు రాళ్లవాగు ప్రస్తుతం రూపు రేఖలు కోల్పోయాయి. గొప్ప విషయం ఏమిటంటే వాగు పరిసర ప్రాంతాలు సంబంధిత ఇరిగేషన్ శాఖ కు చెందిన కొందరు చిరుద్యోగుల ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో ఇతరుల ధారాదత్తం అయిన మాట మాత్రం వాస్తవం.అందుకు ఆయా శాఖలకు చెందిన కొందరు చిరు ఉద్యోగులు మద్దతు తెలియజేసిన విషయం బహిరంగ విషయమే.గతంలో గత ప్రభుత్వం లో కొందరు నాయకులు చివరకు హిందూ స్మశాన వాటికను సైతం ఇతరులకు దారా దత్తం చేశారంటే నాయకుల పనితీరు అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం రాళ్లవాగు పరిస్థితి ఎలా ఉందంటే నాడు పూర్తిస్థాయిలో ఉన్న వాగు నేడు ప్రస్తుతం ఆక్రమణలకు గురై నేడు ప్రస్తుతం చర్యలు తీసుకొనవలసిన నాయకులు సైతం వారి అడుగుజాడల్లో నే నడుస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. రాళ్లవాగు ప్రాంతాలలో సుమారు వేలాది ఎకరాలు ఉన్నాయి. ఆ ఎకరాలను నాటి వైయస్ఆర్సి సిపి శ్రేణులు ఆక్రమితం చేస్తే ప్రస్తుతం తాము తగ్గేదే లేదు అంటూ కొందరు వారి బాటలోనే నడుస్తున్నారు. ఇదే పద్ధతి కొనసాగితే భవిష్యత్తులో రాళ్లవాగు అనేది ఒకటి ఉంటుందని చివరకు స్మశానాలను సైతం ముఖ్యంగా హిందూ స్మశాన వాటిక ను సైతం ఆక్రమణలు చేపట్టిన ఘనత రాజకీయనాయకులకు మాత్రమే చెల్లుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## పారిశుధ్యమా.... నీ జాడెక్కడ ?

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్ట్ 31): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల చెన్నారెడ్డిపల్లి గ్రామం కు వెళ్లే ప్రధాన రహదారిలో గల శివాలయం ఆలయం ఎదురుగా మురుగు నీరు వెళ్లే పరిస్థితి లేక అధ్వానంగా దర్శనమిస్తున్నది. నీరు నిలబడి దుర్వాసన వెదజల్లుతు బాట సారులు పరిసర ప్రాంతంలో నివసించే ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు.దోమలు, పందులు బెడద ఎక్కువగా ఉందని దోమల వలన విషజ్వరాల బారిన పడుతున్నారని పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివాలయం కోసం వచ్చే భక్తులకు ఆలయం ఆవరణ కు దగ్గరలో నీరు నిలబడి ఉండడం తో ముక్కు మూసుకొని నడిచే పరిస్థితి నెలకొన్నది. చెన్నారెడ్డిపల్లి, తుమ్మలచెరువు వెళ్లే వాహన దారులు చిన్నపాటి వర్షం పడితే ఈ మార్గం లో వెళ్ళాలి అంటే మురుగు నీరులోనే వెళ్లాల్సిన దుస్థితి, బాటసారులు కూడా మురుగు నీటి లోనే నడవాల్సిన పరిస్థితి ఉందని నామమాత్రంగా కాలువలో పూడిక తీస్తున్నారు.నీరు పోయేందుకు చర్యలు తీసుకోవటం లేదు అని ప్రజలు వాపోతున్నారు.అధికారులు తాత్కాలికంగా పూడిక తీపిస్తున్నారు తప్ప నీరు వెళ్లేందుకు శాశ్వత పరిష్కారం చూపలేక పోతున్నారని ప్రజలు వాపోతున్నారు. కాలువల్లో శివాలయం చుట్టూ చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలతో అద్వానంగా ఉంది. చెత్తను తొలగించి మ్యాజిక్ డ్రైన్ ఏర్పాటు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనాఅధికారులు స్పందించి మురుగు నీరు వెళ్లేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు శాశ్వత పరిష్కారం చూపుతారో లేదో వేచి చూద్దాం.



## నంద్యాల మీదుగా తిరుపతికి వారాంతపు ఎక్స్ ప్రెస్ రైలు

### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

అగ్ని న్యూస్, నంద్యాల (ఆగస్ట్ 31): నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా తిరుపతి పుణ్యక్షేత్రంకు తెలంగాణ రాష్ట్రం చర్లపల్లి నుంచి తిరుపతి,అలాగే తిరుపతి నుండి చర్లపల్లి కి స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు సెప్టెంబర్ 9 వ తేదీన ప్రారంభమవుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదివారం తెలిపారు.తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు చర్లపల్లి – తిరుపతి, చర్లపల్లి స్పెషల్ ఎక్స్ప్రెస్ రైలు ఏర్పాటు చేశారు అని అన్నారు. సెప్టెంబర్ నెలలో 9 వ తేదీ నుండి నవంబర్ 25 వ తేదీ వరకు రైలు నెంబర్ 07013 ప్రతి మంగళవారం చర్లపల్లి లో రాత్రి 9:10 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు బుధవారం ఉదయం 5:30 గంటలకు వచ్చి,మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి కోవెలకుంట్ల మీదుగా వెళుతుందని తెలిపారు. రైలు నెంబర్ 07014 తిరుపతి – చర్లపల్లి మళ్ళీ తిరుపతిలో ప్రతి బుధవారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 10:25 గంటలకు చేరుకొని చర్లపల్లి కి బయలదేరి గురువారం ఉదయం 8:00 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలో మొత్తం 12 ట్రిప్పులు ఈ ప్రత్యేక వారాంతపు రైలు తిరుగుతాయని, ఈ స్పెషల్ ఎక్స్ ప్రెస్ లు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదాలు తెలిపారు.నంద్యాల పార్లమెంట్ లోని రైలు ప్రయాణికులు ఈ వారంతపు స్పెషల్ ఎక్స్ ప్రెస్ లను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా





అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 31): స్థానిక వడ్డె బజార్ 6 వ వార్డ్ నందు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి గణేష్ ఉత్సవాలలో గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు అన్నా రాంబాబును, నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన ఎరిక్షన్ బాబు




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (ఆగస్ట్31): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో దోర్నాల మండలం గంటవానిపల్లి బ్రిడ్జికి ఎర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు ఈ సందర్భంగా అధికారికంగా తెలిపారు.త్వరలోనే పనులను ప్రారంభిస్తామని, ప్రజల సమస్యలను తీర్చడమే తమ లక్ష్యమని తెలిపారు.దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన సందర్భంగా ప్రభుత్వానికి, ఎరిక్షన్ బాబుకి గంటవానిపల్లి ప్రజలు ధన్యవాదములు తెలియజేస్తున్నారు.

## లడ్డు వేలం ధర రు.90 వేలు



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్31): పట్టణంలోని 10వ వార్డ్  శర్మ వీధి లో శ్రీ జువ్విళ్ళ బావి వినాయక స్వామి దేవస్థానం లో 5 వ రోజు లడ్డు వేలం పాట నిర్వహించారు.లడ్డును పల్లె శేషమ్మ 90000  వేల రూపాయలకు దక్కించుకున్నారు.కలిషంను బుడమ నాగార్జున రెడ్డి 13,000 వేల రూపాయలకు, ఎలకయ్య పల్లె పుల్లారెడ్డి 12,000 వేల రూపాయలకు దక్కించుకున్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్ట్ 31):రాచర్ల మండలం, అనుముల వీడు గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డి కాశిరెడ్డి, టీడీపీ నాయకులు అంబవరం శ్రీనివాసరెడ్డి, నంది శ్రీను, స్థానిక సర్పంచ్, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# ఈ కార్యదర్శి మాకు వద్దు..!



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్ 31): మండలంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఒక కార్యదర్శి పనితీరు వివాదాస్పదంగా మారింది.ఆ చిరుద్యోగి పనితీరు ఎలా ఉందంటే చివరకు ఉన్నతాధికారుల ఫోన్లకు సైతం స్పందించని కార్యదర్శి ఎవరైనా ఉన్నారంటే ఆయన పేరు మాత్రం ప్రస్ఫుటంగా మండలంలో వినబడుతుంది.యర్రగొండపాలెం మండలంలో ఒక కార్యదర్శి పనితీరు మాత్రం వివాదాస్పదంగా మారింది.గతంలో బాధ్యతలు నిర్వహించిన ఒక కార్యదర్శి అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్ కు గురి కాగా ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన ఒక అధికారి మాత్రం తానే సుల్తాన్ అన్న రీతిలో బాధ్యతలు నిర్వహిస్తున్నారని చివరకు అధికారుల ఫోన్లకు సైతం స్పందించని కార్యదర్శి ఎవరంటే ఆయన పేరు మాత్రం కచ్చితంగా చెప్పుకోవాల్సి వస్తుందని ఉద్యోగులు సైతం తెలియజేస్తున్నారంటే అధికారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రజలు తెలియజేసిన వివరాల మేరకు పట్టణంలోని ఒక ప్రాంతంలో రోడ్డుకు ప్రత్యేక అనుమతులు మంజూరై ఉన్నాయి.నాడు కొందరు ఆ రోడ్డు ను సక్రమంగా ఉన్నా కూడా తమకు వేయాలని సంబంధిత పంచాయతీరాజ్ ఉద్యోగులను కలుపుకొని ఆదేశాలు జారీ చేసుకుని ఉన్నారు కానీ ఆ రోడ్డు పక్క ప్రాంతంలో వేయాలని నిబంధనలు ఉన్నా కూడా చర్యలు చేపట్టడంతో ఆ పనులు నిలిచిపోయి ఉన్నాయి. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం పనులను సంబంధిత అధికారులు స్థానిక నాయకులు చర్యలు చేపట్టడంతో వివరాలను అడిగిన స్థానికుల పై ఆ కార్యదర్శి అడ్డగోలుగా మాట్లాడారని ఆ వీధి ప్రజానీకం తెలియజేస్తున్నారు.గతంలో తమ వీధిలో మురుగునీరు నిలిచిందని తెలియజేసిన కూడా ఆ కార్యదర్శి మాత్రం తమన అడ్డగోలుగా విమర్శించారని  ప్రజానీకం తెలియజేస్తున్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆ కార్యదర్శి ఆయనకు సంబంధం లేకుండానే అవకాశం లేకున్నా కూడా బాధ్యతలు స్వీకరించిన విషయం మండల ప్రజానీకానికి మొత్తానికి తెలిసిన విషయమని  కానీ న్యాయబద్ధంగా బాధ్యతలు చేపట్టాలని వీధులలోప్రతి ఒక్కరిపై ఆదిపత్యం చెలాయించాలని కోరడం సమస్యలపై ప్రశ్నించిన తమపై మాట్లాడటం సమంజసం కాదని వారు అంటున్నారు. మండలంలోని మేజర్ పంచాయతీలో ఇటువంటి అధికారి ఉంటే భవిష్యత్తులో పార్టీకి వెన్నుపోటుతప్ప మరొకటి ఉండదని వారు తెలియ జేస్తున్నారు.నాయకులైనా స్పందించి తమ వీధికి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీనివాస్ కు ఘన సన్మానం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్31): మండలం బోడపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా పని చేస్తున్న శ్రీనివాస్ ను ప్రజలు గుర్తించిన ఉత్తమ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగినది.పేరు గతంలో ఆర్మీలో పదవీ విరమణ చేసి ఉన్నారు.మీరు ఏ పాఠశాలలో పనిచేసిన వారి సొంత జీతంలో కొంత భాగాన్ని గవర్నమెంట్ స్కూల్స్ డెవలప్మెంట్ కి వెచ్చిస్తూ ఇప్పటివరకు ఎన్నో లక్షల రూపాయలను స్కూల్స్ కోసం విద్యార్థుల కోసం ఖర్చు చేసి ఉన్నారు.బోడపాడు స్కూల్లో ప్రస్తుతం నో అడ్మిషన్ బోర్డులు పెట్టినారు. కారణం అక్కడ సీట్లు ఫుల్ అయ్యాయి. శ్రీనివాస్ ఆ స్కూలు స్టాఫ్ అందరు కలిసి ఆ స్కూల్లో మంచి ఉత్తీర్ణత శాతం పెంచుతూ ఈ స్కూల్ విద్యార్థులు నవోదయ పాఠశాల ల్లో సీట్లు సాధించారు.ప్రతిరోజు మార్కాపురం పట్టణం నుండి బోడపాడుకి ఆటోలలో వెళ్లి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామంలో రాజకీయ నాయకులు స్థానిక ఉపాధ్యాయులు వారి వారి స్కూలులో కూడా ఈ విధమైనటువంటి చదువులు చెప్పిస్తారని ఆశిస్తున్నట్లు పివి కృష్ణారావు తెలిపారు. మార్కాపురం అసెంబ్లీనియోజకవర్గ ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రవీణ్, రిటైర్డ్ వార్డెన్ దాసయ్య, రామకృష్ణ అంజి, రాజు తదితరులు పాల్గొన్నారు.



మా అధినేత,మార్గదర్శకులు
టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ వక్కలగడ్డ సురేష్
08596 - 222595
9440181757
Taro™ Pumps
Texmo Industries Est. 1956
శ్రీ సీతారామ ఏజన్సీస్
నాయుడు బజారు - మార్కాపురం




మా ఆత్మీయులు, మాకు వెన్నంటి ఉంటూ,
మా అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చే మార్గదర్శకులు
టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ పిన్నిక మల్లిఖార్జున, శ్రీమతి ఆదిలక్ష్మీ
2వ వార్డు కౌన్సిలర్ - మార్కాపురం.




శ్రీ యక్కలి కాశీవిశ్వనాధం గారు
అధ్యక్షులు
శ్రీ ఆలంపల్లి శ్రీనివాసరావు గారు
కార్యదర్శి
శ్రీ బొంతల వెంకట సుధీర్ కుమార్ గారు
కోశాధికారి
శ్రీ తాళ్ళపల్లి సత్యనారాయణ గారు
గౌరవ సలహాదారులు
అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే నాయకుడు, ప్రజల మన్ననలు పొందిన ప్రజానేత
ఆలయ అభివృద్ధిలో అన్ని విధాలుగా అండగా వున్న, మా ప్రియతమ మిత్రులు
టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి
రథసప్తమి సేవా సంఘం గౌరవ సలహాదారులు
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
జన్మదిన శుభాకాంక్షలు
SEP 1
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున
టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి
రథసప్తమి సేవా సంఘం గౌరవ సలహాదారులు
రథసప్తమి సేవా సంఘం - మార్కాపురం


SEP
1
మా సోదరులు, మాకు వెన్నంటి ఉంటూ,
మా అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చే మార్గదర్శకులు
ఆర్యవైశ్య సంఘం లో మకుటం లేని మహారాజ
టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కర్నాటి ఫణీంద్ర
శ్రీ సీతారామ ఐరన్ సిండికేట్,మార్కాపురం


మనసున్న మంచి వ్యక్తి,
వైశ్య సామాజిక వర్గానికి వెన్నుదన్నుగా ఉంటూ,
మా అభివృద్ధికి అండగా ఉంటున్న మా ఆత్మీయులు
టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ ఆలంపల్లి శ్రీనివాసరావు
కార్యదర్శి: రథసప్తమి సేవా సమితి
మార్కాపురం.
శ్రీ ఆలంపల్లి ప్రదీప్
సభ్యులు : రథసప్తమి సేవా సమితి,
మార్కాపురం.
అభిరుచి రెస్టారెంట్
నాయుడు వీధి, మార్కాపురం




# చోళ్ళవీడు గ్రామంలో రూ 1.22 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్నిన్యూస్,రాచర్ల(ఆగస్ట్31): మండలంలోని చోళ్ళవీడు గ్రామ పంచాయతీ లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రూ. 1,22,00000 ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా రూ. 43.60 లక్షలతో రూపాయలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రూ. 24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్ ను, రూ. 34 లక్షల తో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని, ప్రజా అభిష్టం మేరకు కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యులు బత్తిని వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, పంచాయతీ రాజ్ డి.ఈ ఎన్ వి సుబ్బారెడ్డి, ఏ.ఈ సుబ్బారావు, బత్తిని రామకృష్ణ, బత్తిని రాజశేఖర్, ఈదుల రంగస్వామి రెడ్డి, యాస శ్రీనివాసరావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు గా పుల్లారావు, సురేష్

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగష్టు 31): మార్కాపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా బొంతల పుల్లారావు,కార్యదర్శిగా వక్కలగడ్డ సురేష్,కోశాధికారిగా చెక్కా చిన్న మాలకొండ నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఆదివారం రాత్రి ఈ ఎంపిక చేశారు. ఈ కమిటీ మూడు సంవత్సరాలు పని చేస్తుంది. మిగతా కమిటీని త్వరలో పూర్తి చేస్తామని అధ్యక్ష కార్యదర్శులు చెప్పారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ అధ్యక్షుడు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు వక్కలగడ్డ మల్లికార్జున్,తాళ్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు





అగ్ని న్యూస్,తర్లుపాడు(ఆగష్టు 31): మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో గణనాధుని నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు . మెయిన్ బజార్ లో యాదవ్ యూత్, ఆర్యవైశ్య సంఘం, రెడ్డి యూత్,ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహాలు మేళా తాళాల తో భాజభజంత్రిలతో కన్నుల పండుగగా గ్రామోత్సవం నిర్వహిస్తు గణపతి పప్ప మోరియా అంటూ నిమజ్జనం వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం వద్ద లడ్డు వేలం పాటలో శ్రీశైలం వాసవి సముదాయ సత్రం కార్యదర్శి పోలేపల్లి జనార్దన్ రు.30 వేల తో లడ్డును కైవసం చేసుకున్నారు. నిమజ్జనం వేడుకల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తర్లుపాడు ఎస్ ఐ బి.బ్రహ్మ నాయుడు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎయంసీ ఛైర్మన్ ను సన్మానించిన కూటమి మహిళలు



అగ్ని న్యూస్, మార్కాపురం(ఆగష్టు 31): మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మాలపాటి వెంకటరెడ్డి ని ఇతర కమిటీ సభ్యులను కాపునాడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి ఆధ్వర్యంలో కూటమి మహిళలు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన మాలపాటి వెంకటరెడ్డి కి ఎయంసీ ఛైర్మన్ ఇవ్వడం సంతోషకరమని సిద్ధం కృష్ణవేణి తెలిపారు. భవిష్యత్తులో మార్కెట్ యార్డ్ తరుపున రైతులకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని వారు, ఆయనను కోరారు. ఈ సందర్భంగా మాలపాటి వెంకటరెడ్డి మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు సహకారంతో నాకు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవి దక్కిందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో మార్కెట్ యార్డ్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాపర్తి సునీత ,జనసేన నాయకులు వాసవి,టిడిపి మండల అధ్యక్షురాలు మర్రి ఝాన్సీ , బిజెపి మహిళా నాయకురాలు మద్దెల లక్ష్మి,పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి వసంతమ్మ



అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 31): శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి, మార్కాపురం తర్లుపాడు మండలాల్లో గతంలో అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను స్వయంగా వారి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. తర్లుపాడు మండలానికి చెందిన జంకె విజయలక్ష్మి 40,000 రూపాయలు. నంబుల రవణమ్మకి 20,000 రూపాయలు. గ్రంధే మంగమ్మకి 30,786 రూపాయలు.మద్దికుంట్ల వెంకటరంగమ్మకి 30,786 రూపాయలు.మూడమంచు కొండయ్యకి 82,711 రూపాయలు. మార్కాపురం మండలానికి చెందిన మన్యం వెంకట రత్నమ్మ కి 30,028 రూపాయలు.గుదే మనోజ్ కుమార్ కి 2,01,904 రూపాయిలు .గొట్టం రేవతికి 1,19,640 రూపాయలు. ఏరువ చెన్నమ్మ కి 30,000రూపాయలు. రెడ్డెపోగు సుజాత కి 37,205 రూపాయలు. దూదేకుల శాంతమ్మ కి 1,27,813 రూపాయలు.కాకర్ల ఎర్ర సుబ్బయ్య కి 41,250 రూపాయలు అందచేశారు.

## కరాటే పోటీల్లో ఎంఎస్ కరాటే స్కూల్ కి బంగారు పతకాలు




అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 31): బెంగళూరు లోని కోరమాండల్ ఇండోర్ స్టేడియంలో ఫోర్త్ సౌత్ జోన్ కరాటే టోర్నమెంట్ 30, 31 తేదిలలో నిర్వహించారు. ఈ పోటీలలో మార్కాపురం పట్టణానికి చెందిన ఎంఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ విద్యార్థులు మూడు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు.వీరికి ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.మిల్టన్ శాస్త్రి బహుమతులు ప్రధానం చేసి వీరిని అభినందించారు.మెడల్స్ సాధించిన వారిలో షాకీర్ బాషా, ఆసిఫ్, యాసిన్, భార్గవ్, ఉన్నారని ఎమ్మెస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ చీఫ్ ఎగ్జామినర్ మారం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఇన్స్ట్రక్టర్ తోట ప్రసాద్ తెలిపారు .

## ఆపస్ ఆధ్వర్యంలో మన పాఠశాల



### - మన ఆత్మ గౌరవం కార్యక్రమం

అగ్ని న్యూస్,ఒంగోలు(ఆగష్టు 31): పట్టణం లోని ఏకేవీకే కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మన పాఠశాల మన ఆత్మగౌరవం పోస్టర్ ను ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ్ ఏ వేణుగోపాల్ నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు ప్రోత్సహించేలాగా చూడాలని, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని, మాతృభాషలో విద్యాబోధన జరుగునట్లు ఆపస్ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన కార్యదర్శి సి.హెచ్ శ్రావణ కుమార్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే. మల్లికార్జున రావు ,ఆంధ్రకేసరి విద్యా కేంద్రం అధ్యక్షులు మండవ నాగేశ్వరరావు జిల్లా బాధ్యులు కే. శంకర్రావు , బి .వి.ఎస్ గుణ ప్రసాద్, వై.కోటేశ్వరరావు, కే .విశ్వేశ్వరరావు, మధుసూదనరావు, ప్రసాద్,రాము ,హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)